News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :11 | ఖమ్మం | శనివారం మార్చి 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు

**పీసీసీ కార్యవర్గ సమావేశంలో కార్యకర్తలకు దిశానిర్దేశం**

- పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి
- కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయని హామీ
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి



రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు.పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్

వివరాలు 2లో..



## భవిష్యత్తులో గిరిజనులకు ఇసుకతో పొంచి ఉన్న ప్రమాదం

వివరాలు 2లో..

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్": తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇసక సొసైటీలలో జరుగుతున్నటువంటి అక్రమాలపై నేటి ప్రభుత్వం త్రినేత్రం తెరిచి క్షేత్రస్థాయిలో ఇసుక రీచులలో వెలుగు చూస్తున్న ఆరోపణల విషయమై తెలంగాణ నూతన కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం రేవంత్ రెడ్డి, ఇసుక నిర్వహణ విషయంలో ప్రజలకు స్పష్టత కల్పించే విధంగా కొన్ని ప్రత్యేక నిర్ణయాలను ప్రవేశపెడితే" వాటిని సైతం కొన్ని



- "కొండ నాలుకకు మందు వేస్తే" ఉన్న నాలుక ఉడినట్లుగా నేటి టి.జి.ఎం.డి.సి నిర్ణయ నిర్వహాలు..!"
- "మొదటికే మోసం తెచ్చేలా టీ.జీ.ఎం.డి.సి నూతన పాలసీ."
- "గిరిజనుల కంట్లో దుబ్బ కొట్టి. మారు బేరగాళ్లు డబ్బులు దండుకుంటున్నారు.."
- "తెలంగాణ సీఎం ఆలోచనలకు భిన్నంగా అధికారుల వ్యక్తిగత నిర్ణయాలు..?"
- "అంధకారంలో కలిసిపోయిన పాత బిల్లుల మాట పక్కన పెడితే" ఇసుకపై ప్రస్తుతం పెట్టుబడి పెట్టడానికి వెనకంజు వేస్తున్న కాంట్రాక్టర్స్."
- "కోట్ల రూపాయలు పోసి చిల్లర వేరుకుంటున్న ఇసుక ప్రొడ్యూసర్లు.."
- "సామాన్యులకు ఇసుక బహుప్రియం - వి.సి & యం.డి కి కాసుల వర్షం.."

మీడియా ఎదుటే..

## ట్రంప్- జెలెన్‌స్కీ మధ్య మాటల యుద్ధం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య మీడియా ఎదుటే మాటల యుద్ధం చోటు చేసుకుంది. 'మాతో ఒప్పందం కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని ట్రంప్ తెగేసి చెప్పారు.

వివరాలు 2లో..

మాజీ మంత్రి హరీశ్‌రావుపై

## మరో కేసు



- హరీశ్‌రావు నుంచి తనకు ప్రాణహాని ఉందని చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు
- మాజీ మంత్రిపై కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు
- హరీశ్‌రావుపై 351(2), ఆర్‌డబ్ల్యూ3(5) సెక్షన్ల కింద కేసు నమోదు

వివరాలు 2లో..

## ఆ బూతుల స్క్రిప్ట్ సజ్జలదే



- ఆయన చెప్పినట్లే ప్రెస్‌మీట్లలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశా
- భార్గవ్‌రెడ్డి ఆ వీడియోలను వైరల్ చేశారు
- వైకాపాతో కుమ్మక్కై కులచిచ్చు పెట్టేలా కుట్రపూరిత వ్యాఖ్యలు
- నేరం అంగీకరించిన పోసాని
- నేరాంగీకారపత్రం కోర్టులో సమర్పించిన పోలీసులు

వైకాపా నేత, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే ప్రెస్‌మీట్లు, ప్రసంగాల్లో తాను అసభ్య దూషణలు, రెచ్చగొట్టేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేశానని సినీనటుడు, వైకాపా నాయకుడు పోసాని కృష్ణమురళి అంగీకరించారు. వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డి ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసేవారని చెప్పారు. కులాల మధ్య చిచ్చుపెట్టి తద్వారా వైకాపాకు రాజకీయంగా లబ్ధి కలిగించాలనే కుట్రతోనే వారితో కుమ్మక్కై ప్రెస్‌మీట్లలో ఈ వ్యాఖ్యలు చేశానని వివరించారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసులో అరెస్టైన పోసాని పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరిస్తూ... నేరాంగీకారపత్రంపై సంతకం చేశారు. గురువారం రాత్రి పోలీసులు కోర్టులో సమర్పించిన నేరాంగీకారపత్రంలోని ప్రధానాంశాలివీ.. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఆయన భార్య, పిల్లల గురించి అత్యంత అసభ్యంగా మాట్లాడాను. ఆయన అభిమానుల్ని రెచ్చగొట్టాను. రెండు వర్గాల మధ్య గొడవలు సృష్టించేలా వ్యాఖ్యానించాను. మంత్రి నారా లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశా. అశ్లీల పదజాలంతో మహిళలనూ దూషించాను. వీరందరిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటానికి కారణం సజ్జల రామకృష్ణారెడ్డే. ప్రతి ప్రెస్‌మీట్‌కు ముందు ఆయన నాకు స్క్రిప్ట్ పంపేవారు. ఆయన అనుమతితోనే రెచ్చగొట్టేలా మాట్లాడేవాణ్ని. వైకాపా ప్రోద్బలంతోనే..: 2014 నుంచి నేను వైకాపాకు మద్దతుదారును. రాజకీయంగా, సామాజిక మాధ్యమాల్లో ఆ వర్గాలతో కలిసి పనిచేస్తున్నా. వారితో కుమ్మక్కై, వారి ప్రోద్బలంతోనే కులాల మధ్య చిచ్చుపెట్టేలా,

వివరాలు 2లో..

## కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి అండగా ఉంటాం


- ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న మంత్రి
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామన్న మంత్రి



స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తామని, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ

వివరాలు 2లో..

## చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



- ఏపీలో నేడు పెన్షన్ల పంపిణీ
- జీడీ నెల్లూరులోని రామానాయుడుపల్లెలో చంద్రబాబు పర్యటన
- గ్రామంలోని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేత

వివరాలు 2లో..

## మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు



- విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని విమర్శ
- హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం
- విద్యార్థులను గుళ్లో భోజనం తినమని చెప్పారంటూ ఆగ్రహం

వివరాలు 2లో..

మంగళగిరి-తెనాలి-నారా కోడూరు రోడ్లకు మహర్దశ...

## లోకేశ్ ఆదేశాలతో డీపీఆర్ షురూ

- కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల నిర్మాణం, మరమ్మతులు
- మంగళగిరి- తెనాలి-నారా కోడూరు మధ్య 4 లేన్ రోడ్డుగా విస్తరణ
- రూ.1 కోటి 12 వేలు విడుదల



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంగళగిరి-తెనాలి-నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ పట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కీలక రోడ్లు, ప్రజలు నిత్యం రాకపోకలు అధికంగా సాగించే మార్గాలైన తెనాలి-గుంటూరు వయా నారా కోడూరు, తెనాలి-విజయవాడ వయా మంగళగిరి రహదారుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ

వివరాలు 2లో..

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్... మంత్రి లోకేశ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!



- ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

వివరాలు 2లో..

# భవిష్యత్తులో గిరిజనులకు ఇసుకతో పొంచి ఉన్న ప్రమాదం..

- మొదటి పేజి తరువాయి

సమస్తలు వారి స్వయ లాభం కోసం ప్రభుత్వ ఆలోచనలనే తారుమారు చేసింది.. ప్రభుత్వ నిర్ణయ కనుసైకిల్లో జరగవలసిన జీవోలను ప్రతిపక్ష పార్టీ నాయకుల నోటి మాటతో నడిపే విధంగా మారిన టీ.జి.ఎం.డి.సి ఇసుక పాలసీల విధానంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అదేవిధంగా ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అనే సామెత మాదిరిగా టి.జి.ఎం.డి.సి వీసీ & ఎండి బి.ఆర్.వి సుశీల్ కుమార్ కి సరిపోతుంది ఏమో అనే విధంగా అధికారుల నిర్ణయ పరిస్థితులు నెలకొన్నాయి.. ప్రతి ఒక్కరు గిరిజనుల బ్రతుకుల్లో వెలుగు నింపడం ప్రభుత్వ లక్ష్యమే అంటూ కబుర్లు చెబుతున్నారే కానీ.! ఎటువంటి ఆధారం లేకుండా కోట్ల రూపాయలు పెట్టుబడులుగా పెట్టే వాళ్లకి మాత్రం బిల్లులు సకాలంలో అమలు చేయడం లేదు. తిని తినక నివాసం ఉంటున్న గృహాల కాగితాలను సైతం తనకా పెట్టి, వారి కుటుంబాలను వీడి మారుమూల గ్రామాలలో ఆదివాసి కుటుంబంలో ఒకరిగా మెలిగి తిరిగి ఇస్తారో లేదో తెలియని ప్రభుత్వానికి వారిదిగా ఉండి కోట్ల రూపాయలు పెట్టుబడులుగా పెట్టి చిల్లర వేరుకునే పరిస్థితిలుగా మారాయి కాంట్రాక్టర్ల పరిస్థితులు..ఒకవైపు రాష్ట్రంలో ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేద, మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండాలని, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రమిస్తుంటే" ఇసుక అక్రమార్కుల భరతం పట్టాలని కసితో పని చేస్తుంటే, మరోపక్క సిఎం ఆశయాలకు భిన్నంగా విసి %ఎ%యండి సొంత నిర్ణయాలు తీసుకోవడం వలనే.? యావత్ మైనింగ్ శాఖకే ప్రమాదం సంభవించేలా మారింది. నేటి తెలంగాణ ఇసుక పాలసీ పథకాలు అనే ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి.. అంతేకాకుండా సర్కారు ఖజానా కి రావాల్సిన ఆదాయం విసి - యండి గద్దలెక్క తన్నుకు పోయే విధానాలు కళ్ళకు కట్టొచ్చినట్టుగా నూతన పాలసీ విధానాల ద్వారా స్పష్టంగా కనిపిస్తున్నాయి.విసి %ఎ%యండి స్వలాభం కోసం సొంత అజెండా ను అమలు చేయడం ద్వారా గౌరవ సిఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు తూట్లు పొడిచేటట్టుగా మారుతుందేమో అని కార్యకర్తలు ఆయా ప్రాంతాలలో భయాందోళనకు గురవుతున్నారు...సిఎం అనుభవాలపై ఏ మాత్రం పట్టింపు లేకుండా మైనింగ్ శాఖలో కొంతమంది ఇంటి దొంగలే లబ్ధి పొందేలా సొంత పాలసీ అమలు చేయాలని చూస్తున్నట్టుగా పలు ఇసుక ప్రభావిత ప్రాంతాలలో ముచ్చట్లు వినపడుతున్నాయి...

నాలుగు రోజుల క్రితం ఇసుక పాలసీ పై చెప్పింది ఒకటి. అమలు చేస్తున్న విధానం ఇప్పుడు మరొకటి అసలు సీఎం రేవంత్ రెడ్డికి తెలిసి జరుగుతుందా ఆయన అమాయకత్వాన్ని, తెలంగాణ ప్రజలకు తను లబ్ధి చేకూర్చాలని చూసే తన ఆత్రుతను ఆసరా చేసుకొని ఇలాంటి పన్నాగాలకి పాల్పడుతున్నారా అనే విషయం మాత్రం చేర్చన అంశంగా మారింది.

విసి %ఎ% యండి రూపొందించిన సొంత పాలసీ ద్వారా 16 వందల కనిష్ట ధర ఇవ్వడం అసాధ్యమని అలా ఇవ్వగలిగితే" రానున్న భవిష్యత్ తరాల్లో తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారే అవకాశాలు స్పష్టంగా కనపడుతున్నాయని. నిపుణుల ఊహాగానాలు.ఈ పాలసీ ద్వారా 2 వేల నుంచి 2200 వరకు ఇసుక ధరలు వెళ్ళే అవకాశం ఉన్నందున విసి %ఎ% యండి చేతిలో లారి ట్రాన్స్పోర్టర్లు. ఇది దోపిడీకి పెద్ద స్వర్ణ అవకాశంగా మారే అవకాశం ఉన్నందున ప్రభుత్వంతోపాటు ప్రజలంతా కూడా ఈరోజు ఆలోచించాల్సిన సమయం గా మారింది. ఎందుకంటే ఒక సగటు మనిషి గృహ నిర్మాణం కోసం తన సొంత గ్రామాల్లో ఉన్నటువంటి వనరులను సైతం వాడుకోవాలి అంటే" సామాన్యుడికి ఆమెడ దూరంలో ఇసుక జారనుంది. ప్రతి ఒక్క లారీని టి.జి.ఎం.డి.సి అసైన్డ్ చేస్తేనే ట్రిప్ ఇవ్వడం అంటే ఎన్రోల్మెంట్ విధానంలో అవినీతికి అడ్డు అదుపుకి బ్రేక్ వేసే నాథుడే అరుదై పోతాడు.. ఇది ఇలా ఉండగా చెకిన్ ఎన్రోల్మెంట్ దగ్గర ట్రిప్ కి 5 నుంచి 10 వేలు లంచం ఇస్తేనే లారి కదిలే అవకాశం లేకపోలేదు. ప్రతి లేయర్ లోనూ ఇదే తరహా దోపిడీ కి ఆస్కారం ఇచ్చేలా ఉన్నాయి. విసి%ఎ%యండి రూపొందించిన నూతన పాలసీ విధానాలు.. ఇకనైనా జరగబోయే ఇసుక విపత్తులను ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీ వేసి అసలు ఇప్పటిదాకా జరిగినది ఏంటి. ఇసుక సొసైటీల వల్ల ప్రజలు మరియు కాంట్రాక్టర్స్ ఎంతవరకు లబ్ధి పొందారు. అనే విషయాలను పరిగణలోకి తీసుకొని అమాయక గిరిజనలు మరియు వారికి అన్నదమ్ముల అండగా ఉంటూ లాభం ఎరగని పెట్టుబడులు పెడుతున్న కాంట్రాక్టర్ల జీవన విధాన శ్రేణిని దృష్టిలో పెట్టుకొని ఇరువు వర్గాలకు సమన్యాయం ప్రభుత్వం కల్పించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి...

# మీడియా ఎదుటే.. ట్రంప్-జెలెన్‌స్కీ మధ్య మాటల యుద్ధం

- మొదటి పేజి తరువాయి

రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్స్కీ శుక్రవారం శ్వేతసౌధానికి వచ్చారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఇది ఆగ్రహం తెప్పించింది. ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో చిక్కుకుందని, దీని నుంచి గట్టెక్కడం అసాధ్యమని ట్రంప్ హెచ్చరించారు.దీనికి జెలెస్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. "మా దేశంలో మేం ఉంటున్నాం. దృఢసంకల్పంతో ఉన్నాం. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదు. అయినా, మాకు మీ మద్దతు ఉన్నందుకు కృతజ్ఞతలు' అని చెప్పారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెస్కీ వ్యవహార శైలి సరికాదని, చాలా విషయాలను ఇది క్లిష్ట తరం చేస్తుందని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "లక్షలాది మంది జీవితాలతో మీరు చెలగాటమాడుతున్నారు. మీ వ్యవహార శైలితో మూడో ప్రపంచయుద్ధం వచ్చేలా ఉంది. మీరు చేస్తున్న పనులతో దేశానికి చాలా చెడ్డపేరు వస్తోంది" అని జెలెన్స్కీని ఉద్దేశించి ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కలగజేసుకున్నారు. గట్టిగా మాట్లాడొద్దని జెలెన్స్కీకి హితవుపలికారు. రెండు దేశాల మధ్య యుద్ధానికి ముగింపు పలకాలంటే దౌత్యం అవసరమని చెప్పారు. 'ఎలాంటి దౌత్యం?' అంటూ జెలెన్స్కీ ఎదురు ప్రశ్నించారు. దీంతో వాన్స్ ఒకింత అసహనానికి గురయ్యారు. అధ్యక్షుడి కార్యాలయంలో ఇలా ప్రవర్తించడం సరికాదని అన్నారు.

**2 వారాల్లో యుద్ధం ముగిసిపోయేది: ట్రంప్**

వెంటనే వాన్స్‌కు మద్దతుగా ట్రంప్ మాటలు అందుకున్నారు. " మీకు 350 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేశాం. ఆయుధాలు సమకూర్చాం. ఊహించని స్థాయిలో మద్దతుగా నిలిచాం. మా సైనిక పరికరాలే లేకపోతే.. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం 2 వారాల్లో ముగిసిపోయేది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యలో కలగజేసుకున్న జెలెన్స్కీ " అవునవును.. నిజమే. రెండు రోజుల క్రితం ఇదే మాటలు పుతిన్ కూడా అన్నారు" అని బదులిచ్చారు. దీంతో ఒక్కసారిగా అవాక్కయిన ట్రంప్.. ఆ వాగ్వాదానికి ముగింపు పలుకుతూ.. ఇలాంటి పరిస్థితుల్లో ఉక్రెయిన్‌తో వాణిజ్యసంబంధాలు నెరపడం కష్టమని వ్యాఖ్యానించారు.అయితే, అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు జేడీ వాన్స్ ఓ అడుగు ముందుకేశారు. " భిన్న అభిప్రాయాలు ఉండటం సహజమే. వాటిపై న్యాయపోరాటం చేయాలి. అంతేతప్ప మీడియా ఎదుట ఇలా ప్రవర్తించడం సరికాదు" అని అన్నారు. వెంటనే ట్రంప్ కలగజేసుకుంటూ ఇక్కడ ఏం జరుగుతుందో అమెరికా ప్రజలందరికీ తెలియడం ఒక విధంగా మంచిదే. అందుకే ఈ విషయాన్ని ఇంత వరకు బయటకు చెప్పలేదు. నిజమేంటో ఇప్పుడు ప్రజలందరికీ అర్థమవుతుంది. మేం చేసిన సాయానికి మీరు కృతజ్ఞులుగా ఉండాలి. అంతేతప్ప ఇలా ప్రవర్తించడం సరికాదు" అని అన్నారు."ఎంతో మంది ప్రజలు చనిపోతున్నారు. మీ దగ్గర సైనిక బలగం కూడా తగ్గిపోయింది. అయినా మాకు శాంతి ఒప్పందం వద్దంటున్నారు. యుద్ధమే చేస్తామంటున్నారు. తక్షణమే శాంతి ఒప్పందానికి పచ్చజెండా ఊపాల్సిన అవసరం ఉంది. అప్పుడే మీ దేశంపై బుల్లెట్ల మోత ఆగుతుంది. మరణాలు ఆగుతాయి" అని ట్రంప్ కాస్త తీవ్ర స్వరంతోనే హెచ్చరించారు. దీనిపై జెలెన్స్కీ స్పందిస్తూ..

శాంతి ఒప్పందం గురించి మీ గత ప్రభుత్వనేతలను అడగండి. ఏం చెబుతారో వినండి అన్నారు. దీనికి సమాధానంగా గతంలో బైడెన్ ఉండేవారు.. అయన అంత స్మార్ట్ కాదు అంటూ ట్రంప్ బదులిచ్చారు. ఈ నేపథ్యంలో జెలెన్స్కీ అమెరికాతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు. ఒక వేళ శాంతి ఒప్పందం కుదరకపోతే.. అమెరికా- ఉక్రెయిన్ మధ్య ఖనిజాల ఒప్పందం కూడా ముందుకు కదిలే అవకాశాలు కనిపించడం లేదు. భేటీ అనంతరం ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. రష్యాతో శాంతి ఒప్పందానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సుముఖంగా లేరని అర్థమైందంటూ రాసుకొచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్... మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!

రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక

సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

## మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు

తెలంగాణ మంత్రులు హెలికాప్టర్‌లో యాత్రలు చేస్తూ, చేపకూరతో విందు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్ఠకు చేరుకుందని ఆయన అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ఆరోపణలు చేశారు.మంత్రులు విందులు చేసుకుంటూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. శివరాత్రి రోజున... అన్నం వండలేదు, గుడిలో తినండంటూ నాగర్ కర్నూలు జిల్లాలోని కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు సూచించడం దారుణమని అన్నారు.ఇక్కడి ఎస్టీ హాస్టల్లో శివరాత్రి రోజునాడు 380 మంది విద్యార్థులకు గాను 200 మంది ఉన్నారని, మధ్యాహ్నం భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానంలో, రాత్రి భోజనం వీరంరామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని సిబ్బంది చెప్పారని అన్నారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావుపై మరో కేసు

మాజీ మంత్రి హరీశ్‌రావుపై మరో కేసు నమోదైంది. ఆయనపై చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. హరీశ్‌రావుతో పాటు మరో ముగ్గురి నుంచి తనకు ప్రాణహాని ఉందని చక్రధర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హరీశ్‌రావుపై 351(2), ఆర్‌డబ్ల్యూ3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు. హరీశ్‌రావుతో పాటు సంతోశ్ కుమార్, రాములు, వంశీపై కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లో రెండో నిందితుడిగా పోలీసులు హరీశ్‌రావు పేరును చేర్చారు.

## కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి అండగా ఉంటాం

- మొదటి పేజి తరువాయి

మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ పార్కులో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్లలో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని అన్నారు.తాము అధికారంలోకి రాగానే పారిశ్రామికవేత్తలకు చెల్లించాల్సిన బకాయిలపై దృష్టి సారించామని తెలిపారు. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధిని అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీని తీసుకువచ్చినట్లు చెప్పారు. రుణాలు పొందడంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా ప్రత్యేక బృందాన్ని నియమించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు

- మొదటి పేజి తరువాయి

పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

## చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

ఏపీలో నేడు (మార్చి 1) పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో, సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు గంగాధర నెల్లూరులోని రామానాయుడుపల్లె చేరుకోనున్నారు. గ్రామంలో పర్యటించి, పలువురు లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందించనున్నారు.

అంతేగాకుండా, గ్రామంలో 10 సూత్రాల కాన్సెప్ట్ తో ఏర్పాటు చేసి స్టాల్స్ ను పరిశీలించనున్నారు. గ్రామంలో ప్రజావేదిక సభలో పాల్గొంటారు. అనంతరం స్థానిక టీడీపీ నేతలను కలిసి వారికి దిశానిర్దేశం చేయనున్నారు. సాయంత్రం 3.55 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

## మంగళగిరి-తెనాలి-నారా కోడూరు రోడ్లకు మహర్దశ... లోకేశ్ ఆదేశాలతో డీపీఆర్ షురూ

- మొదటి పేజి తరువాయి

చేసింది. తెనాలి నుంచి గుంటూరు మార్గంలో నారా కోడూరు వరకు, తెనాలి-విజయవాడ మార్గంలో మంగళగిరి హైవే వరకు 4 లేన్లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో అధికారులు డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభించారు. మంగళగిరి- తెనాలి-నారా కోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇందు కోసం ప్రభుత్వం రూ. 1 కోటి 12 వేలు విడుదల చేసింది. దీనితో అధికారులు, ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి డీపీఆర్ నివేదిక సిద్ధం చేస్తున్నారు. విస్తరణకు అవసరమైన కొలతలు సేకరిస్తున్నారు.

## ఆ బూతుల స్క్రిప్ట్ సజ్జలదే

- మొదటి పేజి తరువాయి

ప్రజల్ని రెచ్చగొట్టి, గొడవలు సృష్టించేలా ప్రెస్‌మీట్లలో కుట్రపూరిత వ్యాఖ్యలు చేశా.

చంద్రబాబు హయాంలో నంది అవార్డుల ఎంపిక కమిటీలో 12 మంది సభ్యులుంటే అందులో 11 మంది ఒకే కులానికి చెందినవారేనంటూ అసత్య ప్రచారం చేసి నంది అవార్డు తిరస్కరించా. సినీ పరిశ్రమలో కొన్ని కులాల ఆధిపత్యం ఉందంటూ.. ఓ కులాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేశాను. సినీ అభిమానులు, రాజకీయ పార్టీలు, కులాల మధ్య విభేదాలు తలెత్తాలనే ఇలా మాట్లాడాను.

**నెలకు రూ.3.82 లక్షల గౌరవవేతనం తీసుకున్నా..**

ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ ఛైర్మన్‌గా పనిచేసినందుకు ప్రభుత్వం నుంచి నాకు నెలకు రూ.3.82 లక్షలు గౌరవవేతనం లభించేది. ప్రభుత్వ నుంచి వేతనం పొందుతూ.. వైకాపా తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడా. ప్రజల్లో హేయమైన భావనలతో పాటు ఒక వర్గం మరొక వర్గంపై శత్రుత్వం పెంచుకునేందుకు నా వ్యాఖ్యలు దోహదం చేస్తాయని తెలిసీ మీడియాలో తప్పుగా మాట్లాడాను.

# కంచన పెల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 54,000 మన్యం లక్ష్మమ్మకు అందజేత.. గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 28.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54 వేల రూపాయలు మన్యం లక్ష్మమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జక్క రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి,జిల్లా నాయకులు డేగల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ఎడమ నరసింహారెడ్డి,మాజీ వాడు మెంబర్ ఎడమ రాఘవేందర్ రెడ్డి, వడ్లకొండ సునీత,కొలిచెలిమీ అండాలు, పెద్ద నరసింహారెడ్డి, చిట్యాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ల రేపాక గ్రామంలో ఘనంగా శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ మహోత్సవం.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 28.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు గుర్రం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు గుడిచైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినారు.
మూడు రోజుల నుండి రుద్రాభిషేకం పురుష సూక్త లక్ష్మీ గణపతి హోమము వాస్తు నవగ్రహాల పూజలు మహా పూర్ణ హోమముగ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించినారు.
చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందినారు. గ్రామ అభివృద్ధి ప్రదాత రేపాక ప్రదీప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రతి సంవత్సరము శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు ప్రజల సహకారం తీసుకుంటున్నామని మాట్లాడినారు,గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ కార్మికుడికి సహోద్యోగుల ఆత్మీయ సత్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**
సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2 లో శావేల్ ఆపరేటర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన స్పెషల్ గ్రేడ్ ఆపరేటర్ ఆకారపు సమీంద్ర చారి యశోద దంపతులను అధికారులు కార్మిక సంఘాల నాయకులు ఆపరేటర్లు , సహోద్యోగులు శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం నాడు ఓ సి-2 ఆవరణలో జరిగిన చారి సన్మాన సభలో గని మేనేజర్ కె సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ పట్ల అంకితభావం, ఫిఫ్టీన్ క్యూబిక్ మీటర్ షావెల్ ఆపరేటర్ గా ఆయనకున్న ప్రత్యేకతలు ముప్పయి ఐదున్నర సంవత్సరాల పాటు ఆపరేటర్ గా చారి సింగరేణి సంస్థకు చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం చారి విశ్రాంత జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షిస్తూ దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మధుసూదన్, రిలే సి ఇంచార్జ్ భూక్య భా%శీ%గ్య, భూక్య రామదాస్ , కార్మిక సంఘాల నాయకులు సురేందర్ జానకి ప్రసాద్ గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ), వత్సవాయి కృష్ణంరాజు, మిద్దేపాక పాక శ్రీనివాస్ ప్రాతినిధ్య సంఘం (ఐ ఎన్ టి యు సి) అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, రిలే సి ఆపరేటర్లు, కార్మికులు, సూపర్వైజర్లు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 28,**వృత్తి నైపుణ్య శిక్షణ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచ లోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పార్టీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత శారీరకంగా దృఢంగా ఉండాలి.....!

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.
- శ్యామ్ ఫిట్నెస్ జిమ్ నీ ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 28,** యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఖచ్చితంగా ప్రతిరోజు వ్యాయామం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో శారీరక ఫిట్నెస్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం పెరుగుతుందని ఆహారపు అలవాట్లు కూడా మారతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మనం తినే ఆహారం జంక్ ఫుడ్ తో పాటు శారీరక శ్రమ లేని ఫలితంగా ఎక్కువ మందిలో ఉపకాయ బీపీ షుగర్ వస్తున్నాయని వాటి నియంత్రించాలంటే కచ్చితంగా శారీరక వ్యాయామం అవసరమని స్పష్టం చేశారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఉదయం సాయంత్రం వ్యాయామానికి కనీసం ఒక గంట సమయనైన కేటాయించాలని కోరారు. ఇదే సందర్భంలో జిమ్ చేసే సందర్భంలో ఖచ్చితంగా ట్రైనర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఈ ప్రాంత వాసులకి అందుబాటులో అధునాతనమైన ఫిట్నెస్ సెంటర్ ని ప్రారంభించినందుకు నిర్వాకుడైన శ్యామ్ ని ఎస్పి రోహిత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ బాబు ఎస్ఐ మధు ప్రసాద్ తో స్థానిక యువత పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ సైన్స్ డే



**పలమనేరు నియోజకవర్గం ఫిబ్రవరి 28 సీకే న్యూస్**
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈరోజు, పలమనేర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు, ఏజీఎం సురేష్, ఆర్ ఐ చక్రధర్ ఆధ్వర్యంలో, పరిశోధకులు కే పవన్ ముఖ్య అతిథులుగా పాల్గొని, పిల్లలు తయారు చేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు.అనంతరం ఏజీఎం సురేష్ మాట్లాడుతూ...మానవ అభివృద్ధికి సైన్స్ ఎంత అవసరమో తెలియజేసి, ప్రస్తుత సమాజంలో సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు .అలాగే, పరిశోధకుడైన పవన్ మాట్లాడుతూ...సైన్స్ యొక్క గొప్పతనం గురించి వివరిస్తూ...మానవా భివృద్ధికి సైన్స్ ఎంత అవసరమో తెలియజేశారు.విద్యార్థి దశలోనే సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొ,ని ప్రపంచ దేశాలతో సమానంగా ఎదగాలని, విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు చేపట్టి, సమాజం పట్ల ఉన్నత పౌరులుగా ఎదగాలని, సూచించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికి తీసే విధంగా చేసిన ప్రయోగాలు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ప్రధానోపాధ్యాయులు వి సుభాని ఏజీఎం సురేష్ మరియు పవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు మరియు అధ్యాపకులు ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టైలర్స్ డే దినోత్సవం ఘనంగా





**మార్చ్ 01 (సి కె న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో 28,02,2025 శుక్రవారం నాడు టైలర్స్ డే టైలర్స్ అధ్యక్షులు ఆధ్వర్యంలో, నిర్వహిస్తూ ర్యాలీతో నిదానాలతో పెద్ద ఎత్తున నిర్వహించి,గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శుభమస్తు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు, టైలర్ అసోసియేషన్ సభ్యులకు, చేగుంట సంఘ సేవకర్త, అయిత పరంజ్యోతి, వారికి శాలువాతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరి నిత్యం మనిషిని అలంకరించే ఈ టైలర్స్ డేను, పురస్కరించుకుని పేరుపేరునా వారికి కృతజ్ఞతలు తెలిపారు, అసోసియేషన్, సభ్యులు, అయిత పరంజ్యోతిని శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలే ప్రాధాన్యం.

- క్రీడల వల్ల స్నేహబంధాలు పెరుగుతాయి.
- క్రికెట్ టోర్నీని ప్రారంబించిన అడ్వకేట్ భజన సతీష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తమ మిత్రుడు మణికంఠ జ్ఞాపకార్థంతో మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసిన మణి మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నీని శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ముందుగా తమ మిత్రుడు మణికంఠ ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మౌనం పాటించి, టోర్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టోర్నీ దాతల్లో ఒకరైన, బూర్గంపహాడ్ గ్రామస్తులు అడ్వకేట్ భజన సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్నేహితుడి జ్ఞాపకార్థంతో మొట్ట మొదటి సారిగా పెట్టిన ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగాలని, ఈ క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని, మానసిక,శారీరక ఉల్లాసానికి క్రీడలే ప్రాధాన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ డోనర్స్ అయిన చేతుల శ్రీనివాస్ యాదవ్, గుండె వెంకన్న, గొనెల ప్రతాప్,అరవింద్ అదేవిధంగా విన్నర్,రన్నర్ ట్రోఫీల దాత కన్నెబోయిన సారధి కుమార్ తో పాటు పలువురు పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, టోర్నీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రభుత్వ పాఠశాలలో

**మార్చ్ 01 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ వడియారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, సైన్స్ ఫెయిర్ మరియు డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మార్గదర్శక పాఠశాలలు మరియు ప్రాజెక్ట్ గ్రామాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ (వి డి సి) పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) సభ్యులు మరియు మండల, జిల్లా స్థాయి విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా, వడియారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడింది.
ఎస్ఎం సెహ్గల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 5 పాఠశాలల నుండి 80 మంది విద్యార్థులు పాల్గొని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సంబంధించి 45 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు స్థిరత్వం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ" అనే థీమ్ పై ప్రదర్శించిన ప్రాజెక్టులలో అధికార భవనాల్లో పైకప్పు వర్షపు నీటి సంకలన విధానం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగు విధానాలు, ద్రవ వ్యర్థ నిర్వహణ వ్యవస్థలు, సామూహిక సోక్ పిట్స్, గృహ మరియు తాగునీటి కోసం వర్షపు నీటి సేకరణ విధానాలు వంటి అంశాలు ప్రదర్శించబడ్డాయి.
పర్యావరణ కాలుష్యం మరియు దాని ప్రభావాలపై 30 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు.
ఈ సైన్స్ ఫెయిర్ లో చిన్న పిల్లల సృజనాత్మకత మరియు వారి శాస్త్రీయ ఆలోచనా విధానం ఆకట్టుకుంది. వారు శాస్త్రీయ సూత్రాలను ఉపయోగించి సమకాలీన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంలో చూపించిన ప్రతిభ ఉత్సాహపరచింది.
ఈ కార్యక్రమంలో చేగుంట మండ వడియారం ఎచ్ ఎమ్, మసాయిపేట్ మండల విద్యాధికారి శ్రీమతి లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది కరీంనగర్ ఉపాధ్యాయుడు పెంట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి.

- సింగరేణి బృందాలకు తోడుగా సాహసోపేతంగా సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్.
- ట్రాక్ పై నిలిచిన బురద మట్టిని కూడా వేగవంతంగా తొలగిస్తున్న బృందాలు.
- ఈ పనులు నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు.
- ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు.
- అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 28,** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ ఛైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్. డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి ఛైర్మన్ 14 కిలో మీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ ఛైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ మరియు సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి.

శుక్రవారం ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.

## అన్నారుగూడెంలో సాయిబాబా వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్..

పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించిన దయానంద్..



**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిర 17వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు ఆధ్వర్యంలో దయానంద్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు బంధుమిత్రులతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, రామనాథంను పరామర్శించిన మట్టా దయానంద్..





**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, బొమ్మగాని రామనాథంను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం పరామర్శించారు. వారు ఇరువురి కాళ్లకు గాయాలు కావడంతో ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కాపా సుధాకర్, రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి., పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, నాయకులు గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, కూచిపూడి వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య స్వగృహంలో తేనేటి విందుకు హాజరైన డాక్టర్ మట్టా దయానంద్..



**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య స్వగృహంలో తేనేటి విందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం పొన్నం కృష్ణయ్య దంపతులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతుల మెమొంటోను జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, రాయల రాము, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, కూచిపూడి వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటయ్య, సూదా నరసింహారావు, పులి వెంకట నరసయ్య, గోవిందు సురేష్, కొత్తపల్లి దానయ్య, చింతల నరేష్ , కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల రేపాక గ్రామంలో ఘనంగా శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ మహోత్సవం.

- కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా నాయకులుదేశ బోయిన సూర్యనారాయణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు గుర్రం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు గుడిచైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినారు.

మూడు రోజుల నుండి రుద్రాభిషేకం పురుష సూక్త లక్ష్మీ గణపతి హెూమము వాస్తు నవగ్రహాల పూజలు మహా పూర్ణ హెూమముగ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించినారు.

చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందినారు.

గ్రామ అభివృద్ధి ప్రదాత రేపాక ప్రదీప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రతి సంవత్సరము శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు ప్రజల సహకారం తీసుకుంటున్నామని మాట్లాడినారు,గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీఓ చంద్రమౌళి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్



**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ పట్టణం నందు మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం జరిగిన పదవి విరమణ సన్మానం కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి ని సత్కరించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కటికి కిరణ్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు గోపయ్య గౌడ్, గుజ్జర్లపూడి చింటూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్నారి బాలమణి నీ ఆశీర్వదించిన ఫోటో, %డ% వీడియో గ్రఫీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎస్కే హుస్సేన్, జిల్లా నాయకులు మారగాని వెంకట్ ,నేరేడు తిరుపతిరావు





**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చిట్టెం రామారావు ప్రమీల దంపతుల కుమార్తె చిరంజీవి చిట్టెం బాలమణి పుష్పలంకరణ వేడుక శుక్రవారం గ్రామంలో స్థానిక అంకమ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వివిధ మండలాల నాయకులు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ కార్యక్రమానికి వారి వెంట తల్లాడ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ రుద్రాక్ష సురేష్ వంశి గురజాల నారాయణరావు గుమ్మా నరేష్ గూడూరు నరేష్ ఓంకార్ గారు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

## గాంధీభవన్ లో ఘనంగా సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మీటింగ్

### పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్




**తల్లాడ ఫిబ్రవరి 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ నందు జరిగిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మీటింగ్లో సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతం పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా పలు సూచనలు చేసింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ కిషోర్ పోతురాజు , మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, సత్తుపల్లి కోఆర్డినేటర్స్ మురళి, కృష్ణవంశీ, ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# ఘనంగా టైలర్ల దినోత్సవం





**ఫిబ్రవరి 28 (సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి టైలర్ల షాప్ యజమానులు అందరూ కలిసి టైలర్స్ డే సందర్భంగా చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సంస్కర్త అయిత పరంజ్యోతి ఆధ్వర్యంలో అందరూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తదానంతరం గాంధీ చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం శ్రీనివాస్, సాయిబాబా, ముత్యాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి.

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.
- ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి.
- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు.
- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ.
- సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి.
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు.

పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు.

ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు.

క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపరింటెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్ అధికారులు మరియు డిపార్ట్మెంట్ అధికారులకు ఈరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మహేందర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారి బాలమణిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...

- కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరు...



**తల్లాడ ఫిబ్రవరి 28, లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చిట్టెం రామారావు ప్రమీల దంపతుల కుమార్తె చిరంజీవి చిట్టెం బాలమణి పుష్పాలంకరణ వేడుక శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలో స్థానిక మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఎంతో వైభవంగా జరిగింది..

ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి నరసింహారావు,బీసీ యువజన నాయకులు చిట్టెం నరసింహారావు, గోపిశెట్టి నాగేశ్వరరావు, భవాని,నరసింహారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి..

అన్నారుగూడెం అవగాహన సదస్సులో మురళీమోహన్ రావు..







**తల్లాడ, ఫిబ్రవరి 28 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తల్లాడ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి నాబార్డు కౌన్సిలర్ మురళి మోహన్ రావు బ్యాంకులో ఇన్సూరెన్స్ ల పై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అకౌంట్, ఏటీఎం, సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, పొదుపు చేసుకోవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా బ్యాంకు నుంచి వచ్చే రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీటి సంఘం మాజీ అధ్యక్షులు మారెళ్ళ లక్ష్మణరావు, ధారా విష్ణు మోహన్ రావు, దారా శ్రీనివాసరావు, ఆపతి రామయ్య, గోగుల నరసింహారావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్లకు సహకరించిన ఓటర్ల కు ధన్యవాదములు

- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**ఫిబ్రవరి 28 (సీకే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండలంలో 27 గురువారం నాడు జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్ల కి ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ టీం తరపున ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ గ్రాడ్యువేట్ ఎలక్షన్లలో సహకరించిన శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు, ఓటర్లకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా విద్యావంతులను ఎన్నుకోవాలని ప్రసన్న హరికృష్ణ టీం యొక్క మెదక్ జిల్లా వివిధ మండలాల ఇంచార్జ్ సయ్యద్ నవాజుద్దీన్ కోరినారు. అలాగే వివిధ మండలాల బూత్ ఇంచార్జీలుగా సహకరించినటువంటి ది.నరేష్, సురేష్, ఎన్ సురేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరం లో జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని స్థానిక ఎస్ సి బి నగర్ లోని ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే ఫుడ్ ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ ఆర్ జోనల్ ఇంచార్జ్ వైస్ సతీష్ మాట్లాడుతూ సైన్స్ శుక్రవారం ప్రతి మనిషి జీవితంలో ఒక భాగమైందని ఆదిమానవుడి దశ నుండి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ వరకు మానవ మేధస్సు ఎంతో అభివృద్ధి చెందిందని, విద్యార్థులు ఇటువంటి సైన్స్ ప్రదర్శనల ద్వారా రాబోయే తరానికి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన ఓపెన్ కాస్ట్ మైనింగ్ అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఈ సందర్భంగా విద్యార్థులచే ఫుడ్ ఫెస్ట్ ను నిర్వహించారు. తెలంగాణ విభిన్న రకాల వంటల రుచులతో ఆహుతులందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి బోధన బోధ నేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం చందాయి పేటలో

**ఫిబ్రవరి 28 ( సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండలం, చందాయిపేట ప్రభుత్వ పాఠశాలలో నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్, దినోత్సవం సందర్భంగా మండలం లో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు ,చందాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ తనిఖీ చేశారు, ఈ సందర్భంగా తాను

మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది? ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో జీవించేటటువంటి వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని అన్నారు, విద్యార్థులు తరగతి గదిలో చదువుకున్నటువంటి పుస్తకాలు విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో విద్యార్థుల నేర్చుకుంటారు. విద్యార్థిని విద్యార్థులు 280 సైన్స్ ఎగ్జిబిట్లను లను పాఠశాలలో ప్రదర్శించారు. మరియు వడియరంలో సేహాగల్ వారి కాంపిటీషన్ లో తృతీయ బహుమతి పొందిన కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని అభినందిస్తున్న, జిహెచ్ఎం గంగారావు, జగన్ లాల్, సంధ్యారాణి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, సౌజన్య, నర్సిములు, విఠల్ రెడ్డి, సిద్దిరాములు, స్వప్న, సలీం,






శ్రీనివాస్, బంగారయ్యా, వీణ, రాములు, గిరిధర్, అజిత తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో భారతీయ ధ్రువతార సి.వి.రామన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**
స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి, సైన్స్ అధ్యాపకులు జి.స్వరూప రాణి, ఎస్.ప్రశాంతి మాట్లాడుతూ సి వి రామన్ భౌతిక శాస్త్రంలో చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని, ఆసియా ఖండం లోనే తొలిసారి భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొంది, భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన సి వి రామన్ భారతీయుడు కావడం మనందరికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఎవరూ చేయని సాహసాలను విజయవంతంగా చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని రెప రెప లాడించిన ధ్రువతార సి వి రామన్ అని పేర్కొన్నారు. అనంతరం సైన్స్ అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వారి యొక్క మేధో సంపత్తిని మరియు సృజనాత్మకతను కనబరిచినవి . ఈ కార్యక్రమంలో ఝాన్సీ, గీత, మహేశ్వరి, సత్య ప్రసాద్, స్వాతి, శ్వేత, లక్ష్మి, సుల్తానా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ.

**విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం: చైర్మన్, కరస్పాండెంట్.**

**ఉత్తమ ఫలితాలే మా లక్ష్యం: ప్రిన్సిపాల్ తమ్మళ్ల శ్రీకాంత్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , (సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ నందు ఉన్న త్రివేణి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోదూరి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఉషారాణి మాట్లాడుతూ, "త్రివేణి కళాశాల విద్యతో పాటు క్రమశిక్షణకూ సమ ప్రాధాన్యత ఇస్తుంది. అత్యుత్తమ వసతులు కల్పిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడాని కి మార్గదర్శకం చేస్తున్నాం. వారి విజయానికి నిత్యం కృషి చేస్తున్నాం. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాం. " అని తెలిపారు.

ప్రిన్సిపాల్ తమ్మళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, "ఉత్తమ విజయాలు సాధించడంతో పాటు, విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యం. క్రమశిక్షణతో పాటు, సమాజంలోని మార్పులను అర్థం చేసుకుని,



భవిష్యత్తుకు సిద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దుతున్నాం. పాఠ్యబోధన మాత్రమే

# అనుమతి లేని హెూర్డింగ్స్.. రేప్పపాటులోనే ప్రమాదాలు.

- దారి పొడుగుతా ఉన్న హెూర్డింగ్ ఫ్లెక్సీలతో ప్రయాణికులకు ఇబ్బందులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ మండల అధికారులకు రోడ్డుకు ఇరువైపులా హెూర్డింగ్ ఫ్లెక్సీలు కడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డ వెంబడి ఇలా ఎవరిష్టం వచ్చినట్టు వాళ్ళు ఫ్లెక్సీలు పెట్టుకోవడం ఏంటి సార్ వీటివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఫ్లెక్సీలు చూసుకుంటూ రోడ్డు పైన వెళ్లే వాహనదారులు డ్రైవ్ చేయడం జరుగుతుంది దాంతో రెప్పపాటులో ప్రమాదాలు జరుగుతున్నాయి.. దయచేసి అధికారులు కల్పించుకొని అనుమతులు లేకుండా నిర్మించిన ఈ హెూల్డింగ్స్ అన్నిటిని తీసివేయాలని కోరుతున్న ప్రజలు .. పంచాయతీ అనుమతి తీసుకోవాలి పంచాయతీలకు పన్ను కట్టాల్సిన అవసరం ఉన్నది.. ఇటువంటివి ఏమీ లేకుండా ఇష్టం సారంగా హెూర్డింగ్స్ ఎవరికి నచ్చిన రీతిగా వాళ్ళు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు కారకులవుతున్నారు.. ఏదైనాప్పటికీ చుంచుపల్లి మండలంలో రుద్రంపూర్ మొదలుకొని కొత్తగూడెం వరకు ఇలా రోడ్డు వెంబడి అనుమతులు లేని హెూర్డింగ్స్ ఫ్లెక్సీలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినాక అయ్యో అని సానుభూతి చూపించే అధికారులు.. వెంటనే స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉన్నది.

## గోదావరిలో నిట్ట మునిగి ఇద్దరు వ్యక్తులు మృతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,** హైదరాబాద్, వికారాబాద్ కు చెందిన ఇద్దరు యువకులు వారి కుటుంబంతో శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చారు. పుణ్య స్నానాలు ఆచరించేందుకు గోదావరి నదిలో దిగిన యువకులకు నది లోతు అంచనా తెలియక సుమారు 4.20 గ
ంటల సమయానికి సాన ఘట్టాలకు సమీపంలోని గోదావరి నది ప్రవాహంలో గల్లంతయ్యారు. అప్రమత్తమైన గజఈతగాల్ల బృందం నదిలో గాలించి యువకులను ఒడ్డుకు చేర్చగా అప్పటికే వారు మృతి చెందారు. మృతులు పవన్(20), హరి ప్రసాద్ (18)గా పోలీసులు గుర్తించారు. అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మానవునికి ఆదునికేతవైపు అడుగులు వేయించింది దర్జీలే.

- వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి.
- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
- టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొన్న నేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,** కొత్తగూడెం : ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి.

**ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయం: ఎస్పీ రోహిత్ రాజు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు. నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాల ప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీ ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో 141 బి ఎన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్,దుమ్ముగూడెం సిఐ అశోక్, ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడాపోటీలు దోహదం.

**జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని చాటాలి.**
**వసతులు కల్పించి క్రీడాకారులను ప్రభుత్వం పోత్సహించాలి.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 28,**కొత్తగూడెం : క్రీడలతో సమైక్య భావన, యూవకుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆర్గనైజర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటిలు దోహద పడతాయని తెలిపారు. యువకులు అసాంఘిక శక్తులవైపు ఆకర్షతం కాకుండా చదువులు, క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు దృష్టిసారించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఓడిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం మరింత కృషి చేయాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, అన్ని ప్రాంతాల్లో క్రీడామైదానాలు, ఆట వస్తువులను సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ గారు, నాయకులు నేరెళ్ల రమేష్, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు





**సి కె న్యూస్ ప్రతినిధి:**స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వారు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అనిబిసెంట్ కాలేజ్ ఫిజిక్స్ శాస్త్ర విభాగ లెక్చరర్ జి కిషోర్ కుమార్ రావడం జరిగింది. ఎగ్జిబిట్స్ అన్ని కూడా చాలా బాగున్నాయని, అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించారని, పొల్యూషన్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుండెలో రక్తనాళాలు
మూసుకుపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ డిటెక్టర్, అటామిక్ మోడల్, కార్బన్ ప్యూరిఫైడ్ ఇన్ ఎయిర్, తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్తు మీద తయారుచేసిన ఎగ్జిబిట్స్ తనను బాగా ఆకట్టుకున్నాయని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.
ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొని తక్కువ సమయంలో ఎక్కువ ఎగ్జిబిట్స్ తయారు చేసినందుకు అందులో విలువైన వాటిని తయారు చేసినందుకు వారిని ఎంతగానో అభినందించారు.
ఈ కార్యక్రమంలో జి . కిషోర్ కుమార్ (లెక్చరర్ అనిబిసెంట్ కాలేజ్) శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ నివేదిత
, డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవహేళన తప్ప కిషన్‌రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదు..

**రాష్ట్ర ప్రయోజనాల కోసమే.. నా హస్తిన ప్రయాణం**
**గాంధీభవన్ మీడియా సమావేశంలో సీఎం రేవంత్**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలకు చిన్నచూపు చూస్తున్నారని సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, రాజకీయ కోణంలో ప్రజా ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం, చేయూత ఆశించడం ప్రజల సార్వభౌమాధికార హక్కు అని గుర్తు చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.
దమ్ముంటే మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేయండి.. చూద్దాం అంటూ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విరిరారు. భాష అనేది ప్రజలు ఇష్టంతో నేర్చుకునేది మాత్రమేనని, బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని స్పష్టం చేశారు.
అవహేళన తప్ప కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే.. నా హస్తిన ప్రయాణమని, దాన్ని కూడా రాజకీయం చేస్తారా..? అంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
"నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది తీవ్రంగా సంక్షోభంలో కూరుకుపోతుంది. సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి. బీజేపీ కుట్రలను సాగనివ్వం.. ధీటుగా ఎదుర్కొంటాం" అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు."తమిళనాడుకు మెట్రోకు అనుమతిస్తారు కానీ తెలంగాణకు ఎందుకివ్వరు. కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రోకు అనుమతులు ఇవ్వడంలేదు. ఎప్పటిలోగా మెట్రోకు అనుమతులు తెస్తారో కిషన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. మూసీకి నిధులు అడిగితే అవహేళన చేస్తున్నారు. సబర్మతిని, గంగానది, యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేయొచ్చు కానీ మేం మూసీని ప్రక్షాళన చేయొద్దా? ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏమైనా తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి" అని రేవంత్ డియాండ్ చేశారు.
కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి లేకనే కులగణనపై విమర్శలు చేస్తున్నారు. కులగణనలో పాల్గొనాలని కెసిఆర్ ను కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు డిమాండ్ చేయడంలేదు? లోపాలు ఉన్నాయని విమర్శించేవారు ఎక్కడ లోపాలు ఉన్నాయో చెప్పండి" అంటూ సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేయాలనుకునే కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు...





◆జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
◆ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి
◆గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -28:**
మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.
శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.
ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి. హెచ్. ఈ. డబ్ల్యూ సర్మీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
15 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -28:** గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు లెక్కలతో బీజీ జనాభాను తక్కువ చూపిస్తున్నారు

**నాగర్ కర్నూలు:** : నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు.
కవిత మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించాము. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖాగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.
కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు ? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను తక్కువ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని అన్నారు.

# జగన్ రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ. 50 వేల కోట్ల అప్పు

అమరావతి: :ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్ర లోని ముంబై వేదికగా నిర్వహించి కీలక సమావేశంలో శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై.. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు.
ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లు గతంలో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. అంతేగాకుండా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం ఇస్తున్న గ్రాంట్ ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి... వీటి సంఖ్యను నాలుగన్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్ రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి కచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు.గడిచిన ఐదేళ్లలో దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కానీ జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ. 17 వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పు మరో రూ. 50 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ. 67వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వ నాశనం అయినట్లు కేంద్రానికి వివరించారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను సకాలంలో చెల్లించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంలు రూ. 11,352 కోట్లు చెల్లించి పునర్జీవం పోసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# అప్పులు చేశారు.. ఇప్పుడు తీరుస్తున్నాము

**విజయవాడ, ఫిబ్రవరి 28,** :అప్పులు చేయడమే తప్పు.. అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నాం. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని పయ్యావుల ఆరోపించారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదు." అని అన్నారు. ఇజ్రాయెల్ టెక్నాలజీని రాష్ట్రానికి తెచ్చినప్పటి పరిస్థితులను బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల గుర్తు చేసుకున్నారు. డ్రిప్ ఇరిగేషనుపై అధ్యయనానికి ఇజ్రాయెల్ వెళ్లిన బృందంలో తానూ సభ్యుడిగా ఉన్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గుర్తు చేశారు. "దేశంలో తొలిసారిగా ఉమ్మడి ఏపీలోనే డ్రిప్ ఇరిగేషన్ పైలెట్ ప్రాజక్టును అమలు చేశాం. జాతీయ స్థాయిలో డ్రిప్ ఇరిగేషనుపై వేసిన టాస్క్ ఫోర్సుకు చంద్రబాబే ఛైర్మనుగా ఉన్నారు. చంద్రబాబు ఇవాళ ఏం ఆలోచిస్తారో.. రేపు దేశం అదే ఆలోచిస్తుందనడానికి డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టే నిదర్శనం. ఇవాళ డ్రిప్ ఇరిగేషన్ లేని రాష్ట్రం లేదు, డ్రిప్ ఇరిగేషన్ లేని పొలం లేదు. ఇలాంటి కీలకమైన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది." అని వెల్లడించారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి కూడా ప్రస్తావించారు. మంత్రి మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నాం. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకున్నారు. తమను తాము కాపాడుకుంటూ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేం. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని నిరూపితమైంది. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్టు నుంచి రూపాయి కూడా కేటాయించడం లేదు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు సమకూరాయి." అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

